సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

TS-20-0147370
# మన మాట
ప్రతి పదం ప్రజల పక్షం
TELANAGANA సంపుటి 7 సంచిక 204

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

శుక్రవారం | 2 జనవరి | 2026 | పేజీలు : 12
HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA



## ఆ దినకరుడు లోకానికి వెలుతురునిస్తే

# ఈ దివాకర్ జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు



- కొందరికి మంచి పుస్తకాలు చదవడం ఓ వ్యసనం
- ఇంకొందరికి సంగీతం నేర్చుకోవడాన్ని వ్యసనంగా మార్చుకుంటారు
- ఇలా మంచి మంచి వ్యవసనాలు ఉన్న వారు ఎందరో ఉన్నారు
- అలాగే చెడు అలవాట్లను వ్యసనాలుగా చేసుకుని పతనమైన వారూ ఉంటారు
- గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఓ నాయకుడికి ఓ వ్యసనం ఉంది



నిరంతరం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ పరుగులు పెట్టడం ఆయనకు వ్యవసనంగా మారిపోయింది.ఆయన ఏ ప్రాంతంలో ఉంటే ఆ ప్రాంతంలో ప్రజాసమస్యలు లేకుండా చేయడాన్ని ఒక అజెండాగా పెట్టుకుంటూ ఉంటారు. అందు కోసం పార్టీలకతీతంగా అధికారంలో ఎవరుంటే వారితో మంచిగా ఉంటూ.. ప్రజలకోసం ప్రజాసమస్యల పరిష్కారం కోసం బతిమాలో బామాలో ప్రజలకు కావల్సినవి సాధించుకుంటూ ఉంటారు. ఆయనే చిట్ల దివాకర్. ఆయన పేరులోనే మ్యాజిక్ ఉంది. దివాకర్ అంటే సూర్యుడు అని అర్థం. దివ అంటే వెలుతురు.








కర్ అంటే వెలుతురు ఉత్పత్తి చేసేవాడని అర్థం. సమస్త లోకాలకు తన కిరణాలతో వెలు గులు అందించి తేజస్సు కలిగిస్తాడు కాబట్టి సూర్యుణ్ని సంస్కృతంలో దివాకర్ అంటారు. చిట్ల దివాకర్ కు వారి తల్లి దండ్రులు ఏ ఉద్దేశంతో ఆ పేరు పెట్టారో తెలీదు కానీ ఆయన మాత్రం దానికి సార్ధకత చేకూర్చారు. సూర్యుడు వెలుతురునిస్తాడు. మరి దివాకర్ ఏం ఇస్తున్నారు? ఈయన కూడా రక రకాల సమస్యల చీకట్లో కొట్టుమిట్టాడుతోన్న ప్రజలకు వారి సమస్యలు తీర్చడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. అలా చేయగలగడం తన పూర్వ జన్మ సుకృతం అని వినయంగా అంటారు దివాకర్. అంతే కానీ తాను గొప్ప నాయకుణ్నని కానీ..గొప్ప వ్యక్తిని అని కానీ ఆయన ఎన్నడూ అనరు. ఎంత ఎదిగినా ఒదిగే ఉండడం దిగ్గజాలకు కాబోయే వారికే సాధ్యం.

# వృత్తిలో సాఫ్ట్ ఇంజనీర్...
# మారిన ప్రవృత్తిలోనూ సాఫ్టే

తెలంగాణాలోనే పచ్చదనానికి కేరాఫ్ అడ్రస్ అయిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల లో 1979లో పుట్టారు చిట్ల దివాకర్.బాల్యం నుంచే చురుకు ఎక్కువ. ఏ పని మొదలు పెట్టినా ఏకాగ్రత ఎక్కువ. చుట్టూరా ఉన్నవారితో కలిసిమెలసి ఉండడం అప్పటినుంచే అలవాటు. చదువుల్లో పాదరసం. సంస్కారంలో అనితర సాధ్యం. శత్రువుని కూడా ప్రేమగానే చూడాలంటారు.నేర్చుకోవాలన్న జిజ్ఞాస ఉండాలే కానీ మనకంటే చాలా చిన్న వయసు ఉన్న వారి నుండి కూడా ఏదో ఒకటి నేర్చుకోవచ్చునంటారు. ఆయన అలా నేర్చుకుంటూనే ఒక్కో మెట్టు ఎక్కారు. మంచి చదువు చదివి ఇంజనీరింగ్ పట్టా పొందారు. సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా ప్రముఖ ఐటీ కంపెనీల్లో కీలక హోదాల్లో పనిచేశారు. బెంగళూరు..హైదరాబాద్ నగరాల్లో కలిపి మొత్తం మీద పదకొండేళ్ల పాటు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా ఉద్యోగం చేశారు. ఉద్యోగం చేస్తోన్నా చుట్టూరా ఉన్న సమాజాన్ని అనుక్షణం నిశితంగా గమనించే అలవాటు ఉండడంతో ప్రజా సమస్యలపై అవగాహన ఉండేది. సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా ఉంటే తిరుగులేని జీతం వస్తుంది. అందులో తన తెలివితేటలతో ఎంత సేవ చేసినా అది కొంత మందికే ఉపయోగపడుతుంది. మన దేశంలో మెజారిటీ ప్రజలు సమస్యల్లో ఉన్నారు . అటు వంటి ప్రజల కోసం పనిచేస్తే ఎక్కువ మందికి మేలు జరుగుతుంది కదా అన్న ఆలోచన వచ్చింది. ప్రభుత్వంలో ఉన్నా..చట్టసభలో ఉన్నా ప్రజాధనంతో ప్రజలకు ఉపయోగపడే పనులు ఎన్నైనా చేయచ్చు కదా అనిపించింది. అంతే లక్షల జీతాన్ని ఇచ్చే ఉద్యోగాన్ని తృణ ప్రాయంగా విడిచిపెట్టేశారు. రాజకీయాల్లో అడుగు పెట్టారు.











## పువ్వు పుట్టగానే పరిమళించింది
## పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన మరుక్షణమే విజయం వరించింది

బాచుపల్లి పంచాయతీ పరిధిలో నివాసం. మొదట్లో తానున్న కాలనీకి ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు. పదవి అంటే అదొక బాధ్యతే. దాన్ని అలానే స్వీకరించారు దివాకర్. ఆయన ప్రెసిడెంట్ అయ్యేనాటికి ఆ కాలనీలో అన్నీ సమస్యలే. స్థానిక నేతల వెంటబడి తమ కాలనీకి ప్రభుత్వ పరంగా అందించాల్సిన మౌలిక వసతులు, సదుపాయాల కల్పనకోసం పదే పదే అడిగేవారు. తన కాలనీ అభివృద్ధి కోసం దివాకర్ పడుతోన్న తపన చూసి ఆ నేతలు..అధికారులు కూడా అలానే ఆయన అడిగినవన్నీ చేసేవారు. అలా తన కాలనీ ప్రజలకు తల్లో నాలిక అయ్యారు. వారి హృదయాల్లో తన పేరును ముద్ర వేసేసుకున్నారు.2014 ప్రాంతంలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది. సాయినగర్ నుండి వార్డు మెంబర్ గా పోటీ చేసి విజయం సాధించారు దివాకర్. ఆయనే కాదు ఆయన ప్యానెల్ అంతా ఘన విజయం సాధించింది. పొలిటికల్ ఎంట్రీనే అలా అదిరింది.అయితే ఆయన గెలిచిన వెంటనే చూసుకుంటూ సాయినగర్ లో అన్నీ సమస్యలే స్వాగతం పలికాయి. డ్రైనేజీ వ్యవస్థ లేదు. మంచినీటి సరఫరా సరిగ్గా లేదు. రోడ్లు లేవు. సాయి నగర్ లో గుట్టలు ఎక్కువ. ఎత్తుగా ఉన్న గుట్టలపైకి మంచి నీటి సరఫరా చేయడం సాధ్యం కాదు. డ్రైనేజీ పైప్ లైన్లూ లేని దుస్థితి. ఈ క్రమంలోనే తన అనుచరులను పక్కన పెట్టుకుని అహోరాత్రులూ కఠోర శ్రమకు ఓర్చి గుట్టలపైకి డ్రైనేజి లైన్లు వేయించారు. ఇందుకోసం కోట్లకు కోట్లు ఖర్చు చేశారు. వాహనాలు కూడా గుట్టలపైకి వెళ్లే పరిస్థితి లేదు. ఈ తరుణంలో బేసికల్ గా ఇంజనీర్ ..ఉద్యోగాల అనంతరం సివిల్ కాంట్రాక్టులు చేసిన అనుభవం ఉన్న వ్యక్తి కావడంతో గుట్టలపైకి డ్రైనేజ్ లైన్ వేయించే క్రమంలో ఎన్నో సాహస కృత్యాలే చేశారు దివాకర్. జేసీబీలతో తవ్వుకుంటూ పోతూ ట్రాక్టర్లు పైకి ఎక్కకపోతే తన అనుచరులను ముందు ఉంచి ట్రాక్టర్లను గుట్టలపైకి తీసుకుపోతూ అనుకున్న పనులు పూర్తి చేయించారు. తన వార్డు లో పనులు కాబట్టి అవి నాణ్యంగా ఉండాలన్న పట్టుదలతో ఆ కాంట్రాక్ట్ కు అధికారికంగా పోటీ పడి టెండర్ దక్కిన తర్వాత పని చేపట్టారు. ఈ కాంట్రాక్ట్ వల్ల సాయినగర్ మెరిసింది. కానీ దివాకర్ కు కాంట్రాక్ట్ పరంగా నష్టం వచ్చింది. లక్షల్లో నష్టం అది. అయితే దానికి ఆయన బాధపడలేదు. తన ప్రాంతం బాగుపడింది కదా..తన ప్రజలు సంతోషిస్తున్నారు కదా..ఆ సంతోషాన్ని కొనాలంటే ఎన్ని వందల కోట్లు పెట్టినా లాభం ఉండదు కదా అనుకున్నారాయన.సాయినగర్ లో గుట్టల కారణంగా తాగునీరు కూడా అందేది కాదు. ఆ సమయంలో దివాకర్ తన సొంత నిధులతో వాటర్ ట్యాంకర్లను తెప్పించి ఇంటింటికీ పంపిణీ చేసి వారి దాహార్తి తీర్చారు. దివాకర్ చొరవ తీసుకోకపోతే జనం దాహంతో ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి.అంతకు ముందు బాచుపల్లిలోనూ.. సాయినగర్ లోనూ ఆయన చేసిన అభివృద్ధి పనుల కారణంగానే ఆయన పేరు మార్మోగిపోయింది. ఆ ప్రాంతంలో ఎవరిని కదిపినా దివాకర్ గురించి మెరిసే కళ్లతోనే మెచ్చుకుంటారు. సాయినగర్ లోనే 15కోట్ల రూపాయలకు పైగా విలువ జేసే పనులు చేయించారు. ఒక విధంగా ఈ పనులే ఆయన్ను సాయినగర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండేలా చేశాయి.











# కంచుకోటను వదులుకోవలసి వచ్చినా బెదరలేదు

## కొత్త డివిజన్ ను కంచుకోటగా చేసుకుని కాలర్ ఎగరేశారు



2018 ప్రాంతంలో ఉద్యమ పార్టీ..అధికార పక్షం అయిన బి.ఆర్.ఎస్. నుండి బీఫామ్ తీసుకున్నారు. .సరిగ్గా అప్పుడే నిజాంపేట్ కార్పొరేషన్ ఎన్నికల నగారా మోగింది. తాను ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టిన సాయినగర్ డివిజన్ నుంచి పోటీ చేయాలని దివాకర్ అనుకున్నారు. అయిదేళ్లుగా ఆ ప్రాంతంలో తాను చేసిన సామాజిక సేవాకార్యక్రమాలు ..అభివృద్ధి కార్యక్రమాలు అక్కడి ప్రజలకు తెలుసు కాబట్టి అక్కడి నుండి పోటీ చేస్తే ఆయన ప్రచారం చేసుకోవలసిన అవసరం కూడా ఉండేది కాదు. ప్రచారం లేకుండానే ఘన విజయం సాధించేవారు. అయితే ఎన్నికల నామినేషన్ ఘట్టం దగ్గర పడక ముందే దివాకర్ కు కంచుకోట లాంటి సాయినగర్ నుంచి పోటీచేయాలని మరో నేత ఆశించారు. పార్టీలో సీనియర్లు కూడా ఆయనకు వదిలేసేయ్






అని చెప్పడంతో క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా అయిష్టంగానే తన కంచుకోటను వదులుకున్నారు. ఎన్నికల్లో టికెట్ వస్తే మరో కొత్త చోటు నుంచి పోటీ చేయాలి ప్రగతి నగర్ లోని రెండో డివిజన్ నుంచి పోటీ






చేయాలి. ఆ ప్రాంతంలో ఎవరూ పరిచయం లేరు. తాను పనులు చేపట్టిన సాయి నగర్ లో ప్రతీ ఒక్కరికీ తాను తెలుసు. ఇంతటి క్లిష్ట పరిస్థితుల్లోనూ నిబ్బరంగానే నిలబడ్డారు దివాకర్. జనంగురించి ఆలోచించే వారికి జనమే అండగా ఉంటారని అనుకున్నారు. సరే నామినేషన్ల రోజు దగ్గర పడుతోన్న తరుణంలో బాంబులాంటి వార్త. ఓటర్ల జాబితాలో చిత్రంగా దివాకర్ పేరు కానీ..ఆయన సతీమణి



పేరు కానీ..దివాకర్ సోదరుని పేరుకానీ లేవు.



ఎవరో రాజకీయంగా



దివాకర్ ను దెబ్బతీయడానికే ఈ కుట్రకు తెగబడ్డారు. ఈ విషయాన్ని అప్పుడున్న నాయకులకు చెప్పారు దివాకర్. వెంటనే కలెక్టర్ కు ఫోన్ చేసి చట్టవిరుద్ధంగా దివాకర్ కుటుంబ సభ్యులు..అనుచరుల పేర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించారని ఫిర్యాదు చేసి దాన్ని సెట్ రైట్ చేయాల్సిందిగా కోరారు. అధికారులు అన్నీ చూసే సరికి అన్యాయం





జరిగిందని తేలింది. నామినేషన్ వేసే రోజున కూడా సందిగ్ధమే. ఆ రోజు మధ్యాహ్నానికి సమస్య పరిష్కారం అయ్యింది. ఓటర్ల జాబితాలో దివాకర్ కుటుంబ సభ్యుల పేర్లు చేర్చారు. దాంతో నామినేషన్ వేశారు. తొలగించిన పేరు చేర్చాలరులే అనుకుంటే దివాకర్ ప్రగతి నగర్ కు నాన్ లోకల్ అంటూ రాజకీయ ప్రత్యర్థులు విష ప్రచారం మొదలు పెట్టారు. ఆ మాటకొస్తే ప్రగతి నగర్ లో పోటీ చేసిన వారంతా నాన్ లోకల్సే.ఎన్నికల ప్రచారానికి ఎక్కువ సమయం లేదు. అయినా కాలికి బలపం కట్టుకుని ప్రచారం చేశారు. ప్రచారంలో ఒక్కటే చెప్పారు దివాకర్. సాయినగర్ లోనూ బాచుపల్లి పరిసర ప్రాంతాల్లోనూ నేను చేసిన పనులు ఒక్కసారి చూడండి. అక్కడి ప్రజలను అడగండి నేనెలా ఉంటానో ప్రజలకు అందుబాటులో ఉంటానో లేదో కనుక్కున్న తర్వాతనే నాకు ఓటు వేయండని పిలుపు నిచ్చారు. ఆయన లోని నిజాయితీకి ఫ్లాట్ అయిన డివిజన్ ప్రజలు దివాకర్ కు పట్టం కట్టారు. తమ ఓటుతో జై కొట్టారు. ఓటర్ల జాబితానుంచి కుట్రపూరితంగా తన పేరు తొలగిస్తే నాయకులా దయ వల్లనే తన పేరు మళ్లీ చేర్చారని..ప్రభుత్వాధికారి మమత మేడం కూడా ఈ విషయంలో నిజాయితీగా పనిచేసి ఎంతో సహకరించారని ఆ ఇద్దరి మేలు జీవితాంతం గుర్తుంచుకుంటానని అంటారు దివాకర్.








# ఓ కంచుకోట పోతే మరో కంచుకోట వచ్చింది

## ఓ చోట సమస్యలన్నీ పరిష్కరిస్తే రెండో చోట మళ్లీ సమస్యల తోరణం



అన్ని సమస్యలూ అధిగమించి ప్రజల మన్ననలతో ఎన్నికల్లో గెలిచారు. గెలిచిన తర్వాత ఒక్కసారి డివిజన్ పరిస్థితి చూసే సరికి మళ్లీ మొదటి కొచ్చామా అనిపించేలా ఉన్నాయి సమస్యలు. డ్రైనేజీ వ్యవస్థ లేదు. మంచి నీటి సరఫరా సరిగ్గా లేదు. రోడ్లు లేవు. సెంట్రల్ లైటింగ్ లేదు.



సరే పనిచేయాలన్న కసి ఉన్న వారికి జీరో నుంచి మొదలు పెట్టడం కష్టం ఏమీ కాదు. సాయినగర్ కు చేసింది మనసులోంచి పక్కన పెట్టి తాను గెలిచిన కొత్త డివిజన్ అభివృద్ధి వైపు దృష్టి సారించారు. స్థానిక ఎమ్మెల్యే .ఎమ్మెల్సీ ఆశీస్సులు సహకారాలతో తన డివిజన్ కు ఎక్కువ నిధులు







సాధించుకుంటూ వచ్చారు. తన డివిజన్ లో పేరుకు పోయిన సమస్యల దృష్ట్యా ఎక్కువ నిధులు అవసరం అవుతాయని వారిని ఒప్పించి తెచ్చుకున్నారు. మొత్తానికి అయిదేళ్ల కాలంలో ఒక్కో సమస్య



పరిష్కరించుకుంటూ వచ్చారు. ఇపుడు 99శాతం మేరకు పనులు పూర్తి అయిపోయాయి. ఆ ఒక్కశాతం పనులు కాకపోవడానికి కారణం కూడా దివాకర్ వైఫల్యం కానే కాదు. కొన్నింటికి సంబంధించి కోర్టు కేసులు ఉండడం వల్ల ఆయన చేతుల్లో లేకపోయింది. ఈ లోగా పదవీ కాలం ముగిసిపోయింది. లేదంటే నూటికి నూరుశాతం పనులు అయిపోయేవి. పైగా ఈ అయిదేళ్లలో రెండేళ్లు కరోనా సంక్షోభం సతాయించింది. ఎప్పుడూ చేసే అభివృద్ధి పనులు..సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే కరోనా బాధితులకు తన సొంత నిధులతో ఎన్నో సహాయాలు అందించారు. నిరుపేద కూలీలకు రోజూ భోజనాలు..నిత్యావసర సరుకులు అందించారు. శానిటైజర్లు.. మాస్కులు పంచిపెట్టారు.














# ప్రగతి పథంలో ప్రగతి నగర్

## ప్రతీ పనిలో తన ముద్ర వేసిన దివాకర్



ప్రగతి నగర్ లో ఒకే చోట గుడి, బడి వంటి సదుపాయాలు ఉన్నాయి. నాలుగు డివిజన్లలో ఎత్తయిన ప్రాంతాలు ఉండడం వల్ల మంజీరా నీరు పైకి వచ్చే పరిస్థితి లేదు. కింది ప్రాంతంలో రెండు రోజులకోసారి నీరు వస్తే పై ప్రాంతంలో ఆరు రోజులకు ఒకసారి కూడా రావు. వచ్చినా ప్రెజర్ తో రావు. దివాకర్ వచ్చే నాటికి చిన్న చిన్న డ్రైనేజ్ లైన్లు ఉన్నాయి. వాటిని తీసేసి పెద్ద పెద్ద లైన్లు వేశారు. ఒక వైపు విద్యా సంస్థలు లేకపోవడంతో ప్రైవేటు విద్యాసంస్థలను ఆహ్వానించి వారికి ప్రభుత్వ పరంగా కల్పించాల్సిన సదుపాయాలు కల్పించి స్థానిక విద్యార్థులకు మంచి పాఠశాలలు వచ్చేలా చేశారు దివాకర్. ప్రగతి నగర్ ప్రాంతం అంతా ఉద్యోగులతో నిండి ఉన్నది. తరచుగా ఇక్కడ హెల్త్ క్యాంప్స్ కూడా నిర్వహిస్తూ వస్తున్నారు దివాకర్. బడిలానే గుడి కూడా కింది ప్రాంతంలోనే ఉంది. అందుకే పై ప్రాంతంలో అన్యాక్రాంతమైన ఓ ప్రైవేటు భూమి నుంచి ఆక్రమణ దారులను తొలగించి అక్కడ ముందుగా పార్క్ పెట్టించారు దివాకర్. ఆ తర్వాత స్థానిక ప్రజలకు నచ్చచెప్పి అక్కడ వినాయకుని ఆలయాన్ని నిర్మించారు. దాన్ని రానున్న రోజుల్లో పెద్ద



శివాలయంగా అభివృద్ధి చేయాలని దివాకర్ నిర్ణయించారు. చిన్న దేవాలయంగా ఉన్నప్పుడే ప్రతీ బుధవారం ఈ ఆలయానికి రెండు వందలమంది వచ్చేవారు. వినాయక చవితి, దసరా శ్రీరామనవమి బతకమ్మ వంటి పండగల్లో అయితే వేలాది మంది వస్తారు. అందుకే ఆలయ విస్తరణకు ఆయన సంకల్పించారు.



















## మరో బండారి లే అవుట్ అవుతుందేమనని భయపడ్డారు

ప్రగతి నగర్ లో బిల్డర్స్ ఎవరికి తోచిన ఎత్తులో వారు నిర్మాణాలు చేసుకుంటూ పోయారు. రెండేళ్లుగా దీని వల్ల ఓ సమస్య వచ్చింది. వర్షం వస్తే చాలు కాలనీలో నీళ్ల నిల్వ ఉండిపోయేవి. అపార్ట్ మెంట్ల సెల్లార్లలోనూ నీరు వచ్చి చేరేది. మరో బండారి లే అవుట్ లా ప్రజలకు నరకం చూపిస్తుందేమోనని ఆందోళన చెందారు దివాకర్. అయితే సమస్య పరిష్కారం కోసం మూడు నాలుగు కోట్లు వెచ్చించి చుక్క నీరు రోడ్డుమీదకు రాకుండా చేశారు. దీంతో కాలనీ వాసులంతా సంతోషంతో ఉన్నారు. తాను చేసిన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల్లో ఇది తనకు ఎప్పటికీ గుర్తుండిపోయే మంచి పని అంటారు దివాకర్.






# ప్రజలకోసం దేనికైనా సిద్ధం

## ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం





ప్రజలకు మేలు జరుగుతుందంటే ఎలాంటి నిర్ణయం తీసుకోడానికైనా సిద్ధం అంటారు దివాకర్. వీలైనంత ఎక్కువ మంది ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూ..అభివృద్ధి ఫలాలు చేరవేయాలన్న లక్ష్యంతో రాజకీయాల్లో అడుగులు వేస్తూ వచ్చారు. ఈ క్రమంలో తన ఇష్టాయిష్టాలు పక్కన పెట్టి ప్రజల ఆకాంక్షలు నెరవేరడానికి ఏం చేయాలో అదే చేస్తున్నారాయన. దివాకర్ కుటుంబ సభ్యులు టిడిపిలో ఉండేవారు. సో అలా రాజకీయ ఎంట్రీ బాచుపల్లి వార్డు నెంబర్ కాం గ్రెస్ లో తర్వాత రాష్ట్ర విభజన అనంతరం అధికారంలోకి వచ్చిన బి.ఆర్.ఎస్. లో చేరారు. దానికి కారణం తాను ప్రాతినిథ్యం వహిం చే ప్రాంతంలో





ఎలాంటి అభివృద్ధి చేయాలన్నా అధికారంలో ఉన్న పార్టీలో ఉంటేనే ప్రజలకు ఎక్కువ న్యాయం జరుగుతుంది. అందుకే ఆయన ప్రజలను దృష్టిలో పెట్టుకుని బి.ఆర్.ఎస్. లో చేరారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. తన డివిజన్ లో అభివృద్ధి కార్యక్రమాలకు ఎక్కువ నిధులు సాధించుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న పార్టీలో ఉంటేనే బెటరనుకున్నారు. ఎందుకంటే అప్పటికే ఆయన ప్రారంభించిన అభివృద్ధి కార్యక్ర మాల్లో కొన్ని మధ్య లో ఉన్నాయి. వాటిని వేగంగా పూర్తి చేయాలం టే ప్రభుత్వం అండ ఉండాలి.



అప్పుడే అధికారులు కూడా మాట వింటారు. అందుకే ప్రజలకోసం ఆయన కాంగ్రెస్ లో చేరారు. అలా చేరినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దివాకర్ డివిజన్ కు ఎక్కడ లేని ప్రాధాన్యతను ఇచ్చి అభివృద్ధికి సహకరిస్తోంది.







## నేను చేసిన పనులు చూడండి

### నా నిజాయితీని చూసి నిర్ణయం తీసుకోండి



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఇపుడు మరికొన్ని కార్పొరేషన్లు.. మున్సిపాలిటీలు, పంచాయతీలు కలుస్తున్నాయి. వీటికి త్వరలో ఎన్నికల నగారా మోగనుంది. ఈ సారి ప్రగతి నగర్ లోని తన డివిజన్ నుంచే పోటీ చేయాలని దివాకర్ భావిస్తున్నారు. తనను గెలిపిస్తే ప్రగతి నగర్ లో లేక్ డెవలప్ మెంట్ కు ప్రాధాన్యత ఇస్తానంటున్నారు దివాకర్. లేక్ ప్రాంతం నుంచి జె.ఎన్.టి.యూ. వరకు ఫ్లై ఓవర్ నిర్మాణానికి శ్రీకారం చుడతామని భరోసా ఇచ్చారు. ప్రగతి నగర్ లో ఇంత వరకు స్మశానం లేదు. ఈ సారి గెలిచిన వెంటనే మొదటి ఏడాదిలోనే స్మశానాన్ని ఏర్పాటు చేయిస్తామని హామీ ఇస్తున్నారు. ప్రగతి నగర్ లో ట్రాఫిక్ జామ్స్ నివారణకు ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటింటికీ మంజీరా నీరు అందించి తీరతామన్నారు. అన్నింటినీ మించి తాను అనుక్షణం అందరికీ అందుబాటులో ఉంటానని ఆయన చెప్పారు. అదే తనకున్న అతి పెద్ద బలం అన్నారు. సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా కెరీర్ మొదలు పెట్టిన దివాకర్ రాజకీయాల్లోనూ సాఫ్ట్ గానే ఉంటారు. అలా ఉండడమే తనకు ఇష్టమంటారు. మంచితనంతోనే అన్ని పనులు పూర్తి చేసుకుని ప్రజలకు మేలు చేయచ్చని అంటారాయన. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తన గెలుపు..ఆ వెంటనే అభివృద్ధి పనుల కొనసాగింపు ఖాయమన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అన్న దివాకర్ అది తనకు వ్యసనం అయిపోయిన విషయాన్ని మాత్రం ప్రచారం చేసుకోరు.

అనిల్ కుమార్ కుంట....
సందేశ్ మీడియా...
93933 44405